నవతెలంగాణ
1
నల్లగొండ
మంగళవారం డిసెంబర్ 17, 2024 www.navatelangana.com

సమస్యలను పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-దామరచర్ల

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కన్వీనర్ బైరం దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల కు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈనెల 17న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాని కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ అధ్యక్షులు వాడపల్లి శ్రీరాములు , గ్రామపంచాయతీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి జహీర్ , ఏ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

హేమర్ త్రో అథ్లెటిక్స్ పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో సోమవారం పీఈటీ శివరాం విద్యార్థులకు హేమర్ అథ్లెటిక్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హేమర్ త్రో అనేది ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్, ఇది స్టీల్ వైర్‌తో పట్టుకు జోడించబడిన మెటల్ బాల్ అని, హేమర్ త్రో అథ్లెట్లు తప్పనిసరిగా అద్భుతమైన బలం, సమతుల్యత, సమన్వయం, సాంకేతికత, వేగం మానసిక దృష్టిని ప్రదర్శించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులచే హేమర్ అథ్లెటిక్స్ ను చేసి సూపించారు.ఈ కార్యక్రమంలో లో మండల విద్యాధికారి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తరి రాము,శంకర్, జెతిన్ బాబు, అనిల్,చంద్ర కళ, రూప, లోకేష్, దూధ్యా, తదితరులు పాల్గొన్నారు.



17న కలెక్టరేట్ ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం 48 గంటల ధర్నా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జిల్లా విద్యాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ పవన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకు ఇచ్చే మేనూ చార్జీలు, గుడ్ల బిల్లులు నెలల తరబడి రాకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతూ అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వండి పెడుతున్నారన్నారు. దీనితో కార్మికులు అప్పుల పాలవుతున్నారని, అప్పులకు వడ్డీలు కట్టలేక అవమానాలు భరిస్తూ, ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ, అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చేసిన వాటికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతుంటే పైగా రాగిజావ పోయాలని, వారంలో మూడు గుడ్లు పెట్టాలని పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఒత్తిడి చేస్తున్నారని బిల్లులు విడుదల చేయకుండా వంట చేయడం ఎలా సాధ్యమవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల పెండింగ్ బిల్లులు వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని కోరారు. పెరిగిన వేతనం కొన్ని జిల్లాల్లో కొన్ని మండలాల్లో మాత్రమే ఇస్తున్నారని అది కూడా నెలనెలా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు. ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలకి ఇచ్చే మెనూ చార్జీలు కూడా పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో జీవో విడుదల చేసి బడ్జెట్ కేటాయించి పదివేల రూపాయల వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ మాట్లాడుతూ...పథకం ప్రారంభమైనప్పుడు ఇచ్చిన వంట పాత్రలు కావడం వల్ల పలచవారి వంటలు అడుగంటుతున్నాయని వెంటనే కొత్తగా వంట పాత్రలు ఇవ్వాలని, వంట షెడ్లు లేని చోట షెడ్లు నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని, కాటన్ దుస్తులు డ్రెస్ కోడ్‌గా ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం, పీఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు, ప్రొసిడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా బిల్లులు జీతాలు చెల్లించాలని వంటకు సరిపడా గ్యాస్ను పూర్తిగా సబ్సిడీపై ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, అవుట రవీందర్, వరికుప్పల ముత్యాలు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే కరీమున్నీసా, జిల్లా ఉపాధ్యక్షులు పానుగంటి లక్ష్మమ్మ చింత సంగీత జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ మేడి హంస జిల్లా నాయకులు వట్టి కోటి అంజమ్మ మంగ, దమయంతి, మాచర్ల యాదమ్మ దేబోరా వెంకటమ్మ ఇందిర, పుష్పలత,బత్తిని సునీత, పాటి కిష్టమ్మ విజయ, శ్రీలత, నిర్మల, గణేష్, రాయించు సైదమ్మ కొండ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిలిచిపోయిన రూ.57 'కోట్ల పనులు

రాజకీయ వివాదమే కారణమా..?

అభివృద్ధి... నీ జాడెక్కడా..?



నవతెలంగాణ-మిర్యాలగూడ

గత ప్రభుత్వంలో మిర్యాలగూడ పట్టణాన్ని అభివృద్ధిచేసేందుకు తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పథకం కింద రూ.57కోట్ల రుణం మంజూరైంది. పట్టణంలో డ్రెయినేజీ, రోడ్లు నిర్మించడంతోపాటు సెంట్రల్ లైటింగ్, అన్ని వార్డుల్లో రోడ్ల సౌకర్యం కల్పించేందుకు ఈ నిధులు ఖర్చు చేయాలి. తొలుత మంజూరైన రూ.41కోట్లతో 9కి.మీ డ్రెయినేజీ, 6కి.మీ రోడ్లు, రాజీవ్‌చౌక్ నుంచి హనుమాన్‌పేట పై ఓవర్ బ్రిడ్జి వరకు సెంటర్ డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి. అదేవిధంగా అన్ని వార్డుల్లోనూ రోడ్లు ఏర్పాటు చేయాలి. రెండవ విడతలో మంజూరైన రూ.16 కోట్లతో తడకమళ్ల జంక్షన్ నుంచి 2కి.మీ వరకు బీటీ రోడ్డు వేయాల్సి ఉంది. రోడ్డు వైడలింగ్‌తోపాటు సైడ్ వెంట డ్రెయినేజీ, రోడ్డు మధ్యలో డివైడర్లు, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలి.

సంవత్సరం దాటినా నోచుకోని అభివృద్ధి పనులు...

టీయుఐఎఫ్‌డీసీ పథకం కింద రెండు విడతల్లోరూ.5కోట్ల నిధులు గత ప్రభుత్వంలో మంజూరయ్యాయి. ప్రభుత్వం ఈ మొత్తాన్ని రుణం ద్వారా మంజూరు చేయగా పనులు చేపట్టిన తరువాత మున్సిపాలిటికి వచ్చిన ఆదాయం ద్వారా తిరిగి చెల్లించాలి.

ఈ పథకం కింద పనులు చేపట్టేందుకు టెండర్లు, అగ్రిమెంట్ పూర్తి చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్‌కెఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ టెండర్లు దక్కించుకుంది. కాగా వెంటనే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రాగానే పనులను ప్రారంభించలేదు. కొత్త ప్రభుత్వం రావడంతోపాటు స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ కౌన్సిలర్లు ఉండడం, అందులో మెజారిటీ సభ్యులు తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. ఈ కోణంలోనే రాజకీయ వివాదాల కారణంగా పనులు ప్రారంభించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరో నెల రోజుల్లో మున్సిపల్ పాలకవర్గం పదవీ ముగియనున్నడంతో ఆ తరువాత పనులను చేపట్టాలని ఓ ప్రజాప్రతినిధి హుకుం జారీ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ పనులను ప్రారంభిస్తే అన్ని వార్డుల ప్రజాప్రతినిధులకు, అధికారులకు కమీషన్లు ఇవ్వాల్సి వస్తుందని, మున్సిపల్ పదవీకాలం ముగిస్తే తమకు కలిసి వస్తుందనే భావనలో ఉన్నట్లు సమాచారం.

> గ్రేడ్-1గా ఉన్న మిర్యాలగూడ మున్సిపాలిటీలో కొంతకాలంగా అభివృద్ధి పనులకు నోచుకోవడం లేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతోపాటు స్థానిక పాలకవర్గం కూడా పార్టీ ఫిరాయింపులు చేయడంతో అభివృద్ధి పనులు ఎప్పుడు జరుగుతాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. రాజకీయ వివాదాల కారణంగా పట్టణాభివృద్ధి కుంటుపడుతుంది. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు లేమి కారణంగా నిలిచిపోయాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన పనులు సైతం నడవకపోవడంతో అభివృద్ధి కుంటుపడింది.దీంతో గ్రేడ్-1గా ఉన్న మున్సిపాలిటీ అస్తవ్యస్తంగా మారింది.

త్వరలో ప్రారంభిస్తాం ...

మిర్యాలగూడ మున్సిపాలిటికీ టీయుఐఎఫ్‌డీసీ పథకం కింద నిధులు మంజూరైన మాట వాస్తవమే. దీనికిగాను ఇప్పటికే టెండర్లు, అగ్రిమెంట్లు పూర్తి చేసాం. త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం.

వెంకన్న (మున్సిపల్ డీఈ)

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ- కొండమల్లేపల్లి


పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించారు. దేవరకొండ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లోని ప్రభుత్వ జిల్లా పరిషత్, మోడల్ , గురుకులాల పాఠశాల విద్యార్థులు గణిత ప్రతిభ పోటీల్లో పాల్గొనగా ఇంగ్లీష్ మీడియంలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినబొడ్డుపల్లి స్పందన ప్రథమ ప్రతిభ కనబరచగా, దేవరకొండ మోడల్ హైస్కూల్ చెందిన కే. సహస్ర ద్వితీయ ప్రతిభ కనబరచగా, కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి ఎం. రామకృష్ణ తృతీయ ప్రతిభ కనబరిచారు. అదే విధంగా తెలుగు మీడియంలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జాల శ్రీలత ప్రథమ ప్రతిభ కనబరచగా, ప్రేమ్ కుమార్ ద్వితీయ ప్రతిభ కనబర్చగా పి .సతీష్ తృతీయ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ప్రథమ ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులకు రూ.500 నగదు, ద్వితీయ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.300 నగదు, తృతీయ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ.200 నగదును అందజేసి దశరథ మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు ప్రతిభ మెమొంటోళ్లు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష సాధన తో చదివి రాష్ట్రస్థాయిలో గణితంలో ప్రతిభ కనబరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాసులు, జనార్ధన్ రెడ్డి, సరస్వతి, గణిత ఉపాధ్యాయులు గోరేటి నాగర్జున, కొలనుపాక శ్రీపతిరావు, బాలాజీ, వసుంధర, సువర్ణ, నసురుద్దీన్, కే. శ్రీనివాసులు, శంకరమ్మ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ,వినోద్, లక్ష్మీ నల్ల నరసింహ, నరసయ్య, నాగరాజు, కృష్ణయ్య, చారి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీకి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పేదలు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక దొరకక ఇబ్బందులు పడుతున్నారని దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఇసుక దోపిడికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కో కన్వీనర్ రతన్ సింగ్ నాయక్ కోరారు. సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మిర్యాలగూడలో ఇసుక ఆన్లైన్ విధానం బంద్ అయి ఆరు నెలలు అవుతుందని దీంతో పేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని ఆసరాగా చేసుకున్న ఇసుక అక్రమార్కులు ఒక ట్రాక్టర్ ఇసుకకు రూ. 4500 విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి పేదలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇస్లావత్ సైదానాయక్, ఇస్లావత్ మంగ్తానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌అండ్‌ఆఫ్ పద్ధతిలో ఎడమ కాలువకు సాగునీటి విడుదల



నవతెలంగాణ-నాగర్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలో ఈనెల 15వ తేదీ నుండి ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో రబీ పంటకు గాను సాగునీరు విడుదల చేస్తున్నట్లుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీధర్ రావు తెలిపారు. ఈ నీటి విడుదల వచ్చే సంవత్సరం ఏప్రిల్ 25 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎడమ కాలువ పరిధిలో రబీ ఆయకట్టు కింద ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలను వేసుకోవాలని సూచించారు. ఈ రబీ సాగులో సాగునీరుని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని రైతులను కోరారు. ఆయకట్టు చివరి భూములకు కూడా నీరు అందేలా రైతులు సహకరించాలని కోరారు.

అల్లం కిరణ్ టాలెంట్ టెస్ట్‌లో బకల్వాడికి మెడల్స్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో జరిగిన సైంటిస్ట్అల్లం కిరణ్ మెమోరియల్ టాలెంట్ టెస్ట్ లో వ్యాసరచన పోటీల్లో బకల్వాడ విద్యార్థులు మెడల్స్ మెమోంటోలు గెలుపొందారు. దేశంలో పేదరికానికి కారణాలు పరిష్కారాలు అన్న అంశం మీద వ్యాసరచన పోటీలో పదవ తరగతి విద్యార్థులు వెన్నెల అశ్విని మెడల్స్ పొందగా, సైన్స్ టాలెంట్ టెస్ట్ లో 8వ తరగతి సుధీర్ 9వ తరగతి మేఘన , పదవ తరగతిఅంజలి లు అత్యంత ప్రతిభ కనబరిచినందుకు ప్రముఖ అంతర్జాతీయ కథా రచయిత అల్లం రాజయ్య చేతుల మీదుగా అవార్డులు అందుకోవడం జరిగింది. అట్టి విద్యార్థులని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ రెడ్డి మరియు సైన్స్ టీచర్లు తలకోల శ్రీనివాస్ రెడ్డి ఉదయ రాజు దయాకర్ రెడ్డి శ్రీనివాసరావు,పీడీ శ్రీనివాసరెడ్డి ప్రార్థన సమయంలో అభినందించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లోని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ప్రతి ఏటా అల్లం కిరణ్ మెమోరియల్ టాలెంట్ టెస్ట్ వ్యాసాల పోటీలు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని రచయిత విద్యావేత్త ప్రభాకర్ కస్తూరి అభినందించారు.



నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు



నవతెలంగాణ-క్లాక్‌టవర్

అసెంబ్లీ సమావేశాల్లో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానంచేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన దొడ్డి కొమురయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుత విద్యా విధానానికి తుట్లు పొడుస్తూ విద్యారంగలోకి మతోన్మాద బావజాలం జొప్పించడం కోసం కంకణం కట్టుకుందన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులను చదువులకు దూరం చేయడం కోసం బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానంతో పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆపేసే ప్రమాదముందన్నారు. నూతన జాతీయ విద్యా విధానంతో పదో తరగతి ఇంటర్మీడియట్ వ్యవస్థ పోతుందన్నారు. విద్యారంగంలోకి మతోన్మాద భావజాలాన్ని జపించడం కోసం ఒకే దేశం ఒకే ఎన్నిక తప్పు పేరుతో నూతన జాతీయ విద్యా విధానం బలవంతంగా రాష్ట్రాల పై బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నామంటూ తెలంగాణ శాసనసభ్యులు మంత్రులు అందరూ ఏకధాటిగా నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నామంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి అందించాల్సిన బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ చేతుల్లో కీలుబొమ్మగా మారిందని విద్యార్థి లోకానికి తెలియజేసి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మీద దేశంలో బీజేపీ తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులతో కలిసి భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సమస్యల పోరాటాలకు శ్రీకారం చుడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటీ శంకర్,రమావత్ లక్ష్మణ్ నాయక్,కుర్ర సైదా నాయక్, బుడిగ వేంకటేష్, కోరే రమేష్ ముస్కు రవీందర్, స్పందన, జగదీష్,జగన్,వీరన్న,సంపత్, నవదిప్,చరణ్, సిరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలన్నదే రాజన్న లక్ష్యం'

నవతెలంగాణ-మునుగోడు



ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు అందించాలన్నదే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ మండల నాయకులు మందుల బీరప్ప అన్నారు. సోమవారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కూరెళ్ళ గోవర్ధనచారికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాజన్న అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, కూరెళ్ళ యాదగిరి చారి తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన శక్తికి ప్రతిభా పరీక్షలు దోహదం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆలోచన శక్తిని పెంపొందించడం కోసం ప్రతిభా పరీక్షలు ఎంతో ఉపయోగపడుతాయని ఎంఈఓ బాలు నాయక్ అన్నారు. తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలు సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 10 మండలాల నుండి సుమారు 80 మంది పైగా విద్యార్థులు హాజరైనందుకు తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరంను ప్రత్యేకంగా అభినందించారు. దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులందరికీ మెమొంటో, ప్రశంస పత్రాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ధర్మానాయక్, దశరథ , ఫౌండేషన్ అధ్యక్షులు ప్రసాద్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, టిఎంఎఫ్ డివిజన్ బాధ్యులు సైదిరెడ్డి, టీఎంఎఫ్ మండల బాధ్యులు శ్రీశైలం, తావూరియా, స్వామి, జ్యోతి, సైదులు, బాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలి పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ బృందం ఆర్‌బిఎస్‌కే మొబైల్ టీమ్ సోమవారం పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామానుజం సమక్షంలో డాక్టర్ రజిత, విద్యార్థులకు హిమోగ్లోబిన్ శాతం, ఆరోగ్య పరమైన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకన్న డా. రజిత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో చురుకుగా వుంటారని అన్నారు. విద్యార్థులు పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. హిమోగ్లోబిన్ శాతము తక్కువ ఉన్న విద్యార్థుకు ఐరన్,పోలిక్ యాసిడ్ మందులు అందజేశారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల ఫార్మసిస్ట్ ఎం సునీత, స్టాఫ్ నర్స్ జె.లలిత, హెచ్ ఎస్ రజని ఉపాధ్యాయులు బుచ్చిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



30న సీపీఐ బహిరంగసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చిట్యాల

ఈ నెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు అధికసంఖ్యలో తరలిరావాలని ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన గుండ్రాంపల్లి గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం కోసంజరిగిన పోరాటంలో ఆనాడే అనేకమంది ఉరికంబాలు ఎక్కి ప్రాణ త్యాగాలు చేసిన వీరచరిత్ర గల ఉద్యమ పార్టీగా సీపీఐ ఖ్యాతి పొందిందన్నారు. సీపీఐ వంద ఏండ్లలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 26న అన్ని గ్రామ శాఖలలో పార్టీ జెండాలను ఎగురవేయాలి అన్నారు. ఈ సమావేశంలో ఎం డి అక్బర్, జిల్లా సత్యం, కేతరాజు అంజయ్య, బొడిగె బక్క శెట్టి,జిల్లా లక్ష్మయ్య, ఏర్పుల రాములు, జిల్లా యాదయ్య బొబ్బల శంకర్ రెడ్డి,సీమ అంజయ్య,సర్గాల అశోక్, బొడిగె లింగస్వామి, పానుగుల శివ, సీమ వెంకటేశం, చెరుకు వెంకటేశం, కాసర్ల శంకరయ్య, బొడిగె గోపి పాల్గొన్నారు.

మర్రిగూడ : త్యాగాలతో పునీతమైనది సీపీఐ అని ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ అన్నారు.సోమవారం మండలంలోని కుదాభక్షపల్లి గ్రామంలోఆ పార్టీ 100 సంవత్సరాలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో డిసెంబర్ 30న నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ప్రతి గ్రామంలో 100 సంవత్సరాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి పొట్ట యాదగిరి సహాయ కార్యదర్శి మేతరి యాదయ్య, సీనియర్ నాయకులు పున్నం లక్ష్మయ్య ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ నాయకులు ఇస్కిళ్ల మహేందర్, పొట్ట అశోక్,అయితగోని కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో జరిగిన గ్రూప్-2పరీక్షలు

- జిల్లా ఎస్పీసన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

రెండవ రోజు జరిగిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ తెలిపారు. రెండవ రోజులో భాగంగా సోమవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. బందోబస్తు నిర్వహణలో సిబ్బంది అందరూ బాగా పని చేశారని పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో పోలీస్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పీ రవి, పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, బందోబస్తు యసై లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలోని గ్రామ పంచాయతీల సమస్యలపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, డీపీఓ నారాయణరెడ్డి కి ప్రజావాణిలో భాగంగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల రెవెన్యూ గెజిట్ గురించి డీపీఓ నారాయణరెడ్డితో చర్చించగా సానుకూలంగా స్పందించి మండలంలోని గ్రామాల రెవెన్యూ గెజిట్‌పై ప్రత్యేకంగా విజిట్ చేస్తామన్నారన్నారు. త్వరగా సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తామని తెలియజేశారన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న శ్రీ లింగమంతులస్వామి (పెద్ద గట్టు) జాతర

- ఫిబ్రవరి 2 న దిష్టి పూజ
- ఈ నెలలో పెద్దగట్టు కమిటీ ప్రకటన
- జనవరిలో వేలం పాటలు...దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన





నవతెలంగాణ-సూర్యాపేట

యాదవుల ఆరాధ్యదైవం కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా పేరుపొందిన గొల్ల గట్టు శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరకు సమయం రానే వచ్చింది. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర వచ్చే ఫిబ్రవరి నెలలో 16 వ తేదీ నుంచి ప్రారంభం కానున్నది. ఐదు రోజుల పాటు జరిగే జాతర 20 వ తేదీతో ముగియనున్నది.ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 వ తేదీన దిష్టి పూజ నిర్వహించనున్నారు.కాగా సమ్మక్క సారక్క జాతర తర్వాత అతిపెద్ద జాతరైన పెద్దగట్టు జాతరను భక్తులు ఐదు రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తారు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం దురాజ్పల్లి గ్రామంలో గల పెద్దగట్టు పై వెలసిన లింగమంతుల స్వామి తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచింది. శ్రీ లింగమంతుల స్వామి జాతర ను యాదవ గట్టు, గొల్ల గట్టు, పెద్దగట్టు తదితర పేర్లతో పిలుస్తుంటారు. ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల ప్రజలతో పాటు మహారాష్ట్ర చత్తీస్‌ఘఢ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారు. ఇందుకుగాను ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లకు సిద్ధపడుతుంది. పెద్దగట్టు జాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ఆ మేరకు ఏర్పాట్లు చేయనున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 2 వ తేదీన పెద్దగట్టు పై నిర్వహించే దిష్టి పూజతో జాతర ఏర్పాట్లు షురూ కానున్నాయి. అనంతరం అదే నెలలో 16,17,18,19,20 తేదీలలో ఐదు రోజుల పాటు వైభోవపేతంగా జాతర నిర్వహిస్తారు.రెండవ తేదీన దిష్టి పూజ జరిగిన 15 రోజుల తర్వాత 16 వ తేదీన అర్ధరాత్రి 12 గంటలకు గంపల ప్రదక్షిణ లతో జాతర ప్రారంభం కానున్నది. జాతరలో ఇది కీలక ఘట్టం. మాఘ పౌర్ణమి నాడు కేసారం గ్రామం నుండి చౌడమ్మతల్లి ఉన్న దేవర పెట్టాను తీసుకొని యాదవ రెడ్డి కులస్తులతో పాటు భక్తులు కాలినడకన బయలుదేరి పెద్దగట్టుకు చేరుకుంటారు.ఈ ఘట్టం తర్వాత భక్తులు తమ వెంట తెచ్చిన జంతువులను బలి ఇచ్చి బోనం సమర్పిస్తారు.అనంతరం జాతరలో రెండవ రోజు చౌడమ్మతల్లి కి బోనాలు సమర్పిస్తారు. మూడోరోజు పసుపు కుంకుమలు వేసి అందంగా చంద్ర పట్నం వేస్తారు. జాతరలో నాలుగో రోజు కేసారం గ్రామం నుండి పాలు తీసుకొచ్చి రెండు కొత్త బోనం కుండల్లో పాలు పొంగిస్తారు. అనంతరం మున్నా వారి గొర్రెను బలిస్తారు. ఐదో రోజు లింగమంతుల స్వామి దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. జాతర తంతు అంతా పూర్తయిన తర్వాత మొత్తం భక్తులు తుదిసారిగా మొక్కులు చెల్లించి ఇంటి ముఖం పడతారు. దీంతో జాతర ముగుస్తుంది.ఐదు రోజుల పాటు జరిగే జాతర నిర్వహణ కోసం ఆరు నెలల ముందు నుంచే పాలక మండలి ని ఏర్పాటు చేసి అధికారులు ఏర్పాట్లు చేసేవారు.కానీ ఈసారి అలాంటి ఏర్పాట్లు ఏమి కూడా కనిపించడం లేదు. ప్రధానంగా గత జాతర సమయంలో ఏర్పాటు చేసిన ధర్మకర్తల మండలి పదవీకాలం గతేడాది ముగిసింది. నిబంధనల ప్రకారం సంవత్సరం పాటే ఉండే మండలి పదవీకాలం ముగిసిన తర్వాత నూతన పాలకమండలి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.ఈ క్రమంలో సెప్టెంబర్ నెలలో దేవాదాయ శాఖ అధికారులు నోటిఫికేషన్ వేయగా 22 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం పరిశీలన సైతం పూర్తయింది. మూడు నెలలు గడుస్తున్నా కూడా నేటికి కూడా పాలక మండలిని ప్రకటించక పోవడం గమనార్హం. కమిటీ ఏర్పడితే వేలం పాటలు నిర్వహించే అవకాశం ఉంటుంది. కాగా నేటికి కమిటీ వేయక పోవడం, వేలంపాటల నిర్వహణ చేపట్టాక పోవడంతో జాతర ఏర్పాట్లు నత్తనడకన సాగుతున్నాయి. కాగా పాలక వర్గం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఈ నెలలో పాలక మండలి ఏర్పాటు
దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సులోచన

నోటిఫికేషన్ అనంతరం వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తి అయింది.ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి.ఈనెలలోనే పాలక వర్గం ఏర్పాటు అవుతుంది. అదేవిధంగా జనవరిలో వేలంపాటలు నిర్వహిస్తాం. ఫిబ్రవరి రెండవ తేదీన దిష్టి పూజ అనంతరం 16,17,18,19,20 ఐదు రోజుల పాటు జాతర జరుగనున్నది.

ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కారం కావాలి

- ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి
- ఇంటింటి కుటుంబ సర్వేకి సహకరించిన అధికారుల అందరికీ శుభాకాంక్షలు
- ప్రజావాణికి 79 దరఖాస్తులు,అత్యధికంగా తాసిల్దార్ లకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సీఎం ప్రజావాణి, ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ తేజస్, అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. ఈరోజు జరిగిన ప్రజావాణిలో మొత్తం 79 ఫిర్యాదులు అందాయి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తులలో ఎక్కువగా తాసిల్దార్ లకు భూములకు సంబంధించిన 22 దరఖాస్తులు వచ్చాయన్నారు. మండలాధికారులు మండలాలలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలపై చేసుకుంటున్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుదారుడి దరఖాస్తు పరిష్కరించ లెకపోతే దానికి గల కారణాలను వెంటనే దరఖాస్తుదారునికి తెలియజేయాలని, వివరాలు రాత పూర్వకంగా అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు తప్పనిసరిగా ప్రోటోకాల్ ను తప్పక పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే సమిష్టిగా అధికారులందరూ కృషిచేసి విజయవంతం చేసినందుకు కలెక్టర్ స్వయంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు వెంటనే స్పందించాలని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేని కూడా సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో వి వి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్‌కుమార్, సీపీఓ ఎల్ కిషన్, డియమైన హెచ్ ఓ కోటాచలం, డీఈఓ అశోక్, డీటీడీఓ శంకర్, డీడబ్ల్యుఓ నరసింహారావు, డీఏవో భాస్కర్ రెడ్డి, డీఎండబ్ల్యుఓ జగదీష్ రెడ్డి, ఏసీడీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత బీసీ అభివృద్ధి అధికారి అనసూయ ఎల్ డి ఎం బాపూజీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు

- మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్



నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి క్విజ్ పోటీలు దోహదపడతాయని మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అన్నారు. సోమవారం మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని డీఆర్ఆర్ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఏర్పాటుచేసిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధాన ఉత్సవంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 13 పాఠశాలల నుండి 13 టీంలు క్విజ్ పోటీల్లో పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి జెడ్‌పిహెచ్ఎస్ గోట్టిపర్తి రూ.3016, ద్వితీయ బహుమతి తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు రూ.2016, తృతీయ బహుమతి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల తుంగతుర్తి రూ.1016 గెలుపొందారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి టీం అభినందిస్తూ గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్విజ్ మాస్టర్‌గా గోపగాని లింగమూర్తి, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య మాజీ సర్పంచ్ తునికి సాయిలు నాయకులు గునిగంటి సంతోష్,గోపగాని శ్రీనివాస్, నాగమల్లు, వెంకన్న, వెంకటేష్, మల్లికార్జున్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు అనుమతి ఇవ్వాలి



నవతెలంగాణ-మునగాల

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల జేఏసీ ఆ ధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని సీఐ టీయూ జిల్లా కమిటీ సభ్యులు స్వరాజ్యం కోరారు. సోమవారం ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపీడీఓ రమేష్ దీన్ దయాల్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అందర్ని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని, జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాలను రద్దు చేయాలని కోరారు. కేటగిరీ ల వారిగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.కారోబార్,బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లించా లని కోరారు.ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వాగును ఆక్రమిస్తున్నారు

- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజక వర్గంలో గుట్టలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయి. కొంతమంది వాగులను సైతం ఆక్రమించుకుని తమ కులాల వైశాల్యాన్ని పెంచుకుంటున్నారు. ఈ తతంగం మండల పరిధిలోని చిమిర్యాల గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామ పరిధిలోని వాగు ను చుట్టుపక్కల పొలాల వాళ్ళు కబ్జా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వాగులో పెద్ద పెద్ద గుండ్లను వేస్తూ పొలాలుగా మారుస్తున్నారు.ఈ వాగుని పూడ్చడం వల్ల ఊర్లోకి నీరు పోటెత్తి ఊరు మొత్తం మునిగిపోయే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వచ్చిన వరదలకు ఊరు మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు స్పందించి వాగు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని కోరుకుంటున్నారు.

చిన్నారులను అబ్బురపరిచే లా కార్వీ బేబీ ఫొటో స్టూడియో

- అత్యధిక టెక్నాలజీతో ఏర్పాటు చేయడం అభినందనీయం
- ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-సూర్యాపేట

చిన్నారులను అబ్బురపరిచి ఆకట్టుకునేలా జిల్లా కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో కార్వీ బేబీ ఫోటో స్టూడియోను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం స్థానిక మెడికల్ కళాశాల ఎదుట ఫోటోగ్రాఫర్ కోడం రంజిత్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన కార్వి బేబీ ఫోటో స్టూడియోను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సాధారణంగా చిన్నారులు ఫోటోలు దిగాలంటే తల్లిదండ్రులను ఫోటోగ్రాఫర్ ను ఎంతో ఇబ్బంది పెడతారని అలాంటి చిన్నారులను దృష్టిలో ఉంచుకొని వారికి నచ్చే విధంగా కొన్ని సెట్టింగ్స్ ఏర్పాటు చేసి బేబీ ఫొటో స్టూడియోను నెలకొల్పడం జరిగిందన్నారు. సూర్యాపేట ప్రాంతవాసులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్య, పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్, ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కొచ్చర్ల రవి, నజీర్ మిక్సింగ్ యూనిట్, సాయి రెడ్డి, పాషా, జానీ, రాము, నగేష్, వెంకట్, సురేష్, వారణాసి రమేష్, సైదులు, శేఖర్, హరి, జగదీష్, సంతోష్ రెడ్డి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మారుపేరు గాదరి కిషోర్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-సూర్యాపేట

రెండుసార్లు తుంగతుర్తి ఎమ్మెల్యేగా గెలిచి నియోజక వర్గాన్ని సంక్షేమ, అభివృద్ధి పదంలో నిలిపిన మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అభివృద్ధికి మారుపేరని బీఆ ర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. కిషోర్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక ఆలేటి ఆటంలో మానసిక వికలాంగులకు ఆయన అన్నదానం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన ముద్ర వేసుకున్న గాదరి కిషోర్ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలతో కలసి చురుకుగా పాల్గొని రాష్ట్ర సాధనలో భాగస్వాములైనారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శోభన్ బాబు, ఆలేటి ఆటం సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-నూతనకల్

మండల కేంద్రానికి చెందిన గౌడ సంఘం సభ్యులు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డికి సోమవారం మండల కేంద్రంలో శాలువాలతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌడ సంఘ గ్రామ అధ్యక్షుడు బూడిద మల్లయ్య పెద్ద గౌడ్, బండపల్లి శ్రీను మాట్లాడుతూ రైతుల సమస్యలతో పాటు గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరిస్తూ గీతా కార్మికులకు ప్రభుత్వం అందజేస్తున్న రక్షణ కిట్లను, ప్రమాదం జరిగితే ప్రభుత్వం అందించే ఎక్స్‌గ్రేషియాను తదితర అంశాలపై సంబంధిత శాఖ మంత్రులతో చర్చించి గౌడ కులస్తుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ సభ్యులు సారకల్ల గౌడ్ మొగుళ్ళ శ్రీరాములు, మొగుళ రవి, బండపల్లి సాగర్, మొగుళ్ల వెంకన్న, బండపల్లి యాదగిరి, పూజల సైదులు, బత్తిలి లింగయ్య, బండపల్లి లింగయ్య, బూడిద వెంకటేశ్వర్లు, బండపల్లి శ్రీరాములు, బండపల్లి దశరథ, అనంతల వెంకన్న, బత్తిని లక్ష్మయ్య, బండపల్లి లింగయ్య, బండపల్లి వెంకన్న, బండపల్లి సాయిలు, బండపల్లి శ్రీనివాస్, మొగుళ్ళ ఉప్పలయ్య, మొగుళ్ల రమేష్, బండపల్లి చంద్ర, బండపల్లి సంపత్, బండపల్లి మహేష్, బండపల్లి జలంధర్, సమ్మటి లింగస్వామి, బండపల్లి మహేష్, బత్తిని మురళి, బండపల్లి మహేష్, బండి మహేష్, బత్తిని వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

తాడిచెట్టు పైనుండి పడిన గీత కార్మికుడు

నవతెలంగాణ-మోతే

మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన గుణగంటి నరసయ్య ప్రమాదవశాత్తు తాడిచెట్టు ఎక్కుతూ కిందపడ్డాడు. అతనికి తీవ్ర గాయాలు అవడంతో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు పరామర్శించి మాట్లాడుతూ వెంటనే బాధితునికి ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బోడపట్ల జయమ్మ, మండల ప్రధాన కార్యదర్శి బట్టిపెల్లి నాగ మల్లయ్య, బోడపట్ల వీరభద్రం, బోడపట్ల చిన్ని, గుణగంటి కృపాకర్ ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ల అరెస్టు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

సోమవారం నుండి జరుగుతున్న తెలంగాణ అసెంబ్లి సమావేశాల్లో సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని అసెంబ్లీ సబ్ కమిటీకి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న ఆత్మకూరు ఎస్ మండల తాజా మాజీ సర్పంచులను సోమవారం ఉదయం ఆత్మకూరు ఎస్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సర్పంచ్‌ల రాష్ట్ర జేఏసీ కార్యదర్శి మల్లయ్య యాదవ్, సహాయ కార్యదర్శి సానబోయిన సుధాకర్, గూగులోత్ లింగ నాయక్, శ్రీను ఉన్నారు.

గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండ గాని సోమేశ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్, కోటమర్తి మల్లయ్య కడారి నరేష్ మామిడాల రాజలింగం కుంభ వెంకన్న, పులిచెర్ల ప్రభు వెంకన్న మండలంలోని వివిధ గ్రామాల చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తుంగతుర్తి: మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ జన్మదిన వేడుకలను తుంగతుర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండగాని కవిత,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పేదలకు బెడ్ షీట్ల పంపిణీ



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ జన్మదినం సందర్భంగా పేదలకు సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు తడకమల్ల రవికుమార్ 10 మంది పేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. గాదరి కిషోర్ కృషి వల్లనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, గునిగంటి సంతోష్, గోపగాని శ్రీను, బొజ్జ సాయి కిరణ్, గోపగాని వెంకన్న, బొంకురి మధు, కందే అంజయ్య, కొండగడుపుల శ్రీకాంత్, కొండగడుపుల వెంకటేష్, ఉప్పుల నాగమల్లు, తడకమళ్ల మల్లికార్జున్ కాసర్ల రాజశేఖర్, పొడేటి లతీఫ్, తడకమళ్ళ మధు, కడియం గోపి, ఏపూరి మహేష్ బొంకూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలని ధర్నా



నవతెలంగాణ-తుంగతుర్తి

ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీలు గుండగాని కవిత రాములు గౌడ్,తాడికొండ సీతయ్యలు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు 2500 ఆర్థికసాయం ఆడపిల్లలకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం, ఆసరా పెన్షన్ 4000 రూపాయలు ఇస్తానని చెప్పి అధికారం లోకి వచ్చి ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశల్లో వెంటనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు తునికి లక్ష్మి, సోమలక్ష్మి, మంజుల, అకారపు మంజుల,బొంకూరి విమల,,కలకొట్ల నర్సమ్మ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయంలో సోమవారం శాస్త్రోక్తంగా ధనుర్మాస ఉత్సవాలను నిర్వహించారు శ్రీకృష్ణ గోదాదేవి విగ్రహాలకు పూజలు నిర్వహించారు మహిళలు తిరుప్పావై పాశురాలను వీనుల విందుగా స్తోత్రం చేశారు శ్రీమాన్ ముడుంబా దామోదరచార్యులు తిరుమల తిరుపతి దేవస్థానం ఆల్వార్ దివ్య ప్రబంధం ప్రాజెక్టు వారి సారథ్యంలో తమిళ భాషలో ఉన్న తిరుప్పావై పాశురాలను తెలుగులో అర్థవంతంగా వివరించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పురుషోత్తమ శర్మ చైర్మన్ పొట్టు మత్తు సోమలక్ష్మి సుకన్య కొత్త లలిత శైలజ అండాలు పద్మ సుకన్య సుగుణ జ్యోతి రమణమ్మ భారతమ్మ వెంకటరమణ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

పల్లె చుక్కయ్యకు పరామర్శ



నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ నాయకుడు, అనంతగిరి మండలం వెంకట్రాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె చుక్కయ్యను కాంగ్రెస్ అనంతగిరి మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం పరామర్శించారు.ఇటీవల చుక్కయ్య కాలుకు గాయంకావడంతో, వారి కుటుంబాన్ని పరామర్శించి, ఖర్చుల నిమిత్తం రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇవ్వమన్నట్లుగా చుక్కయ్యకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సహకారం, చొరవతో భవిష్యత్తులో పార్టీ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేదాంతరావు, వెంకన్న ,ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల కోసం పనిచేసేది కాంగ్రెస్

నవతెలంగాణ-చిలుకూరు

నిరంతరం ప్రజల కోసం పనిచేసేది కాంగ్రెస్ ఆ పార్టీ జిల్లా నాయకులు కొల్లు నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసి మాట్లాడారు.వివిధ అనారోగ్య కారణాల వలన ఆర్థికస్థోమత లేకపోవడంతో సీఎం రిలీఫ్ కింద అప్లై చేసుకోవడం వలన చెక్కులు వచ్చాయన్నారు.కొల్లు పద్మావతి భర్త సత్యమయ్య రూ.60 వేలు, మాధవరపు సరోజిని భర్త నరసింహులు రూ.21 వేల చెక్కులను బాధితుల ఇంటి దగ్గరకు వెళ్లి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడవెల్లి పుల్లారావు, గ్రామ శాఖఅధ్యక్షులు ఎస్‌కె సోందుమియా, గంగిరెడ్డి నాగిరెడ్డి, పొందూరి రమేష్, సిరాపురపు భిక్షం, కొండానరేష్, సురగాని యాదగిరి, బాలబోయిన వెంకన్న, భద్రయ్య పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించిన ఆర్కిటెక్ట్



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ఉప ముఖ్యమంత్రి, మంత్రులు శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ ప్రదేశాన్ని బెంగళూరుకు చెందిన ఆర్కిటెక్ట్ మనోజ్ పరిశీలించారు. స్కూల్ ప్లానింగ్, ఆ ప్రదేశం యొక్క స్థితిగతులు, పరిసరాలు, భూమి తదితర వివరాలను ఆయన తెలుసుకున్నారు. త్వరలోనే పనులను మొదలు పెడతామని తెలిపారు. ఆయన వెంట ఆర్ అండ్ బి డి ఈ మంత్రి పిఆర్ఓ రామ్ రెడ్డి, సుందరి నాగేశ్వరరావు, తాసిల్దార్ కవిత, సర్వేయర్ భాస్కర్, జాన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులోని అయ్యప్ప సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అంతటి రమేష్ సంతోషి దంపతులు అన్నదాతగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్వాములు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
మంగళవారం | డిసెంబర్ 17, 2024 | www.navatelangana.com

సీఎం, ప్రభుత్వవిప్ చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో సోమవారం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వవిప్ బీర్లఐలయ్య ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా, ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే దృఢ సంకల్పంతో విద్యార్థులకు ఏకకాలంలో 40శాతం మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అశోక్, యజాజ్, నవీన్ కుమార్, ఉత్తపవన్, భాస్కర్, నితిన్, రంజిత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధితునికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెల్వర్తికి గ్రామానికి చెందిన ఎడవెల్లి నాగేష్ అనారోగ్యంతో రెండు కళ్ళు కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాడు. సమాచారం తెలుసుకున్న మండల ంలోని పహిల్వాన్‌పురంకు చెందిన ఏజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బాధితునికి రూ.10 వేల ఆర్థికసాయం సోమవారం అందజేశారు.



భువనగిరి కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేయాలి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి పూర్తిస్థాయిలో మట్టిని చదును చేశారని, మరింత అభివృద్ధి చేయాలని రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మాజీ ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చొరవ చూపి స్థానిక ఏజీఐ ఫ్యాక్టరీ ద్వారా సీఎస్సార్ ఫండ్స్ ద్వారా గుట్టను తులసి మైదానంలో మట్టి నింపి చదును చేశారన్నారు మినీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను నిర్మించామన్నారు. క్రీడల కోసం వాకింగ్, రన్నింగ్‌ట్రాక్‌ల కోసం గతంలో ప్రభుత్వానికి నివేదించామన్నారు. క్రీడలకు ఉపయోగించుకునే విధంగా పూర్తిస్థాయిలో మైదానాన్ని తయారు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలను విద్యార్థులను యువకులను సమీకరించి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, రచ్చ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు జనగాం పాండు, నాయకులు కూతలు సురేష్, ఇక్బాల్ చౌదరి పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అడ్డగూడూర్

మండలకేంద్రంలో చదువుకున్న మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, యువ కిశోరం తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో అంగరంగ వైభవంగా పట్టణశాఖ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ నామ స్మరణతో గట్టిగా శబ్దాలు చేస్తూ ఆయన కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, మాజీ ఉపసర్పంచ్ వడకాల రణధీర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, బీఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంలఅరవింద్, బీఆర్ఎస్ పట్టణశాఖ ప్రధానకార్యదర్శి గజ్జెల్లి రవి, బీఆర్ఎస్ వై పట్టణ అధ్యక్షులు గూడెపు నరేష్, బీఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు బాలెంలబాబు మహాజన్, మాజీ వార్డు మెంబర్లు బైరెడ్డి నర్సిరెడ్డి, దాసరి బాలరాజు, సోమిరెడ్డి అరుణ పురుషోత్తంరెడ్డి, పూజారి సైదులు, గూడెపు రేవతిపరమేష్, బీఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు బాలెంల అయోధ్యవరిగడ్డి లోకేష్, బాలెంలపరుశరాములు, బాలెంల రామకృష్ణ, బాలెంల నర్సింహ, పయ్యావుల మత్స్యగిరి, పయ్యావుల మహేష్, బాలెంల మల్లయ్య, బాలెంల బాబు, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి సీఎంకప్, కబడ్డీ క్రీడలకు ఆలేరు క్రీడాకారులు ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మైనార్టీ గురుకుల, వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు చిన్న బత్తిని శరణ్య మొహమ్మద్ సుహాన, యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలలో పాల్గొని విజేతలయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో జరిగే సీఎం కప్ క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకా రులకు, మైనార్టీ గురుకుల సంక్షేమ హాస్టల్ ప్రిన్సిపాల్ కవిత, హాస్టల్ వార్డెన్ మిస్కిన, పీఈటీ విజయలక్ష్మి, అప్స, ఝాన్సీ, రెహనా, తోటి ఉపాధ్యా యులు సిబ్బంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రతి ఇంటా భగవాన్ నామ జపం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణంలో కళ్లెం పెంటారెడ్డి కాలనీలో ఆదివారం రాత్రి భగవాన్ నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించామని కాలనీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవా ధ్యక్షులు గోశిక భిక్షపతి, ఉపాధ్యక్షులు బడుగు సావిత్రి, బడుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి పోలోజురాజు, ఆర్థికకార్యదర్శి గంజి మార్కండేయ, సభ్యులు బొప్పాయి సింహాచలం పోలోజు వెంకటాచారి, కాసోజు గిరిధరా చారి, కోనము వినోద, గోశిక బాలరాజు, బడుగు జయప్రకాష్, దారహరి కుమార్, పోలోజు కృష్ణాచారి, గోశిక స్వామి పాల్గొన్నారు.



వేతన చట్టం అమలు చేయాలని కోరుతూ కరపత్రం విడుదల

నవతెలంగాణ-ఆలేరుటౌన్

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్ వద్ద ఐ ఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ప్రకాష్‌గౌడ్, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌లతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాపీ, ఇతర రంగాల కార్మికుల హక్కుల కొరకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు విడుదల చేశామన్నారు. పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ విడిపోయిన దే సందర్భం పురస్కరించుకొని , విముక్తి రోజు నిర్వహించారు. విభజన సమయంలో ఇందిరా చొరవను కొనియాడారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వికృతరూపం దాలుస్తున్న ఆదాని, అంబానిల స్నేహం

- జమిలి ఎన్నికలు రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం
- సీఎం రేవంత్‌రెడ్డి ఆదానితో చేసుకున్న ఒప్పందాన్ని బహిర్గతం చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

దేశ ప్రధాని నరేంద్రమోడీ ఆదాని, అంబానీలతో చేస్తున్న స్నేహం వికృతరూపం దాలుస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా తృతీయ మహాసభల సందర్భంగా సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రతినిధుల సభకు హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కష్టార్జితంతో పోగేసిన సంపదను ఆదాని, అంబానీలకు దోచిపెట్టడం సరికాదన్నారు. సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం విదేశాల్లో సేకరించిన70,80 వేలకోట్ల సంపదను లంచాల రూపకంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి రూ.1700 ఇచ్చినట్లు అమెరికా ప్రభుత్వం బయట పెట్టిందన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదాని ఇచ్చిన రూ.100 కోట్లు తిరిగి ఇవ్వడం సంతోషకరమన్నారు. దావోస్ నగరంలో నిర్వహించిన జాయింట్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ఆదాని, అంబానీలతో కుదుర్చుకున్న రూ.12400 కోట్ల సంగతి ఏంటో ప్రజల ముందు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికలు రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం దీన్ని సీపీఐ(ఎం) పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లు పెట్టనుందన్నారు. జమిలి ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థను దెబ్బ తీయడమే కాకుండా రాష్ట్రాల స్వయం శక్తిని బలహీనపరుస్తుందన్నారు. ఎన్నికల ఖర్చులు తగ్గకపోను మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. జమిలిఎన్నికలు దేశ సంక్షేమానికి మంచివి కావన్నారు. ఒక రాష్ట్రంలో అవిశ్వాసంతో ప్రభుత్వం కూలిపోతే తిరిగి ఎన్నికలు నిర్వహించరా? అన్నారు. 6 గ్యారంటీల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు చేయడంలో అర్థం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలయ్యాయో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పదే పదే చెప్పుతున్న ప్రజాసామ్య పరిరక్షణ ఏడవగ్యారంటీ అమలు చేయడం లేదన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లకు కూల్చడం, రామగుండం అడవులు నరకడం, ప్రాజెక్టుల పేదల భూములు గుంజుకోవడం, గ్రూపు-1 విద్యార్థుల అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామికం కాదా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రిలు ఎక్కడికిపోతే అక్కడ సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేయడంలో ఇద్దరూ ఒక్కటేనన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్ని అమలు చేసి పాలించాలని కోరారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడితే సీపీఐ(ఎం) చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేనిసుదర్శన్, బొంతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ పాల్గొన్నారు.



అట్టహాసంగా సీపీఐ(ఎం) ప్రతినిధుల మహాసభ ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో రెండవ రోజు యాదాద్రిభువనగిరి జిల్లా సీపీఐ(ఎం) ప్రతినిధుల మహాసభ సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. పార్టీ సీనియర్ నాయకులైన పుచ్చలపల్లి సుందరయ్య సుర్జిత్‌సింగ్, సీతారాం ఏచూరి, నర్రారాఘవరెడ్డి, మల్లు స్వరాజ్యం, బీఎన్.రెడ్డి ఫొటోలను ప్రదర్శనగా పెట్టారు. సభాప్రాంగణంలో నవతెలంగాణ బుక్‌షాప్‌ను ప్రదర్శనగా ఉంచారు. ప్రతినిధుల మహాసభకు యాదాద్రిభువనగిరి జిల్లా నుండి దాదాపు 500 ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చిన ప్రతి ఒక్క ప్రతినిధి రెడ్‌షర్ట్ వైట్ ప్యాంటు లేదా లుంగీలు కట్టుకొని హాజరయ్యారు. ప్రతినిధుల మహాసభ ఉదయం 11:15 నిమిషాలకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డిలతో కలిసి చెరుపల్లి సీతారాములు అమరవీరుల ఫొటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జోహార్ అమరవీరులకు నినాదాలు చేశారు. సభా ప్రారంభానికి ముందు పార్టీ కోసం, దేశం కోసం అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి అనంతరం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ సభను ప్రారంభించారు. సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షత వహించారు.









అంజన్నకు జోహార్లు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రోడ్డ అంజన్న అనారోగ్యంతో మృతి చెంది రెండో ఏడాది కావొస్తుంది. ప్రజా ఉద్యమాల్లో అంజన్న సీపీఐ(ఎం) పక్షాన పేదల కోసం చేసిన పోరాటాలు మరువలేనివి. ఆయన నిర్వహించిన ఉద్యమాలను పార్టీ మరవలేదు. ఆయన జ్ఞాపకార్థం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహించే ఆ పార్టీ జిల్లా తృతీయ మహాసభలకు రోడ్డ అంజయ్యనగర్ పేరు పెట్టింది. అంజన్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడినిగా పనిచేస్తూ 2022 మే 12న సంగారెడ్డి లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో మాట్లాడుతూ గుండెనొప్పితో మరణించారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో జన్మించిన అంజన్న చిన్ననాటి నుంచి ఎర్రజెండా అభిమానంతో ఎస్ఎఫ్ఐ లో చేరి అనేక ప్రజాసంఘాలలో పనిచేశారు. అనంతరం కుటుంబ పోషణ కోసం ఉద్యోగంలో చేరగా అమరజీవి కందాల రంగారెడ్డి స్ఫూర్తితో 1987లో ఉద్యోగానికి రాజీనామా చేసి సీపీఐ(ఎం)లో చేరి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తూ రంగారెడ్డి గారి హత్యానంతరం జరిగిన గొడవల్లో 35 రోజులు జైలు జీవితం గడిపారు. 1992-95 వరకు ఎస్.లింగోటం సింగిల్ విండో చైర్మన్ గా గెలిచి రైతులకు అండగా నిలిచారు. 2000 సంవత్సరం నుండి 2011 వరకు పార్టీ చౌటుప్పల్ మండల కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యునిగా, చనిపోయే వరకు జిల్లా పార్టీ కార్యదర్శి వర్గసభ్యునిగా, వ్యవసాయ కార్మికసంఘం మండల కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా అనేక కూలీ, భూమి, ఉపాధి పోరాటాలలో ముందుండి పనిచేశారు. చిన్నా..పెద్దా అనే బేధాభిప్రాయం లేకుండా అందర్ని అన్నా తమ్ముడా అని పలకరిస్తూ ఆప్యాయంగా ఉన్నారు. తమ కుటుంబాన్ని కూడా విప్లవ బాటలో నడిపిస్తూ కుటుంబాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. రోడ్డ అంజన్న మృతి జిల్లా ఉద్యమానికి, వ్యవసాయ కూలీలకు తీరనిలోటు.





జీపీ కార్మికులు సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగకార్మిక సంఘాల జేఏసీమండల అధ్యక్షుడు కూరెళ్ళ కిష్టయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నాకు మండల గ్రామ పంచాయతీ కార్మికులను వెళుతున్న సందర్భంగా మండలంలో విధులకు హాజరు కావడం లేదని ధర్నాకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములునాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నేడు ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి, బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి ఉపాధ్యక్షులు రాగటి శ్రీను, కార్యదర్శి ఇంద్రపల్లి జ్ఞానేశ్వర్, కోశాధికారి ఎస్.రమేశ్, కె.లక్ష్మయ్య, యాదయ్య పాల్గొన్నారు.



ఉచిత గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-తుర్కపల్లి

తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గోపాలమిత్ర సెంటర్ పెద్దతండాలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భగోశవ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా గర్భందాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స నిర్వహించారు. ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. చూడి పరీక్షలు నిర్వహించి మేలుజాతి దూడల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. దూడలకు నటల నివారణా మందులు, కాల్షియం టానిక్‌లను అందజేశారు. రైతుల కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించారు. విటమిన్ ఇంజక్షన్లు ఇచ్చారు. పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణమిశ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీఏఎస్ డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ చంద్రారెడ్డి, డాక్టర్ సునీత, సూపర్వైజర్ భానుచందర్, పశు వైద్యసిబ్బంది ఎల్ఎస్ఏ.శేఖర్, రవి, వీఏలు రాఘవేంద్ర, శంషుద్దీన్, గోపాలమిత్రలు వీరు, బాలేష్, హర్షమహేష్, పి.ప్రవీణ్, కె.ప్రవీణ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రమాణాలను పాటించని అధికారులకు చర్యలు తప్పవు

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

మెనూ ప్రకారం, నాణ్యతా ప్రమాణాలను పాటించని అధికారులకు చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. సోమవారం భువనగిరి పట్టణంలో హనుమాన్‌వాడలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేర్ టేకర్ రమేశ్‌ను సస్పెండ్ చేశారు. ప్రిన్సిపాల్‌కు షోకాజ్ నోటీసు జారీ చేశారు. విద్యార్థులకు వండిన భోజనంలో కొత్త మెనూ పాటించ లేదన్నారు. విద్యార్థులకు పెట్టే గుడ్లు కూడా సరిగా లేకపోవడం, విద్యార్థుల చేత పనిచేయించడం జరిగిందని కలెక్టర్ దృష్టికి వచ్చింది. పెరుగుకు బదులుగా మజ్జిగ పెట్టిన తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. డైనింగ్‌హాల్‌లో కొత్త మెనూ బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వడ్డించే డైనింగ్‌హాల్ శుభ్రంగా లేకపోవడంపై సిబ్బందిపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



బయో సైన్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ బయోసైన్స్ టీచర్ ఫోరం తరపున బయోసైన్స్ టాలెంట్ టెస్ట్ ఈ నెల 18వ తేదీ భువనగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల బీచ్ మెయిల్ నందు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు కొరుటూరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పొదిల్ల విజయ ప్రతాప్ తెలిపారు. ఈ జిల్లాస్థాయి టాలెంట్ పరీక్షలు, ప్రతి మండలంనుండి మండలస్థాయి పరీక్షల విజేతలుగా నిలిచిన, ప్రథమ, ద్వితీయ 'బయాలజీ' టీచర్', జిల్లాస్థాయి పోటీకి హాజరయ్యేలా చూడాలని కోరారు. జిల్లా స్థాయిలో విజేతలుగ నిలిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి టాలెంట్‌కు ఎంపిక పంపబడ్తారు. విద్యార్థులతో ప్రోత్సాహక బహుమతులతో పాటు బోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలియ చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సామాజిక ఆరోగ్య కేంద్రం సందర్శన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని బంగారిగడ్డ సామాజికఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఉదయం 9:00 గంటల సమయానికి మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అకస్మాత్తుగా సందర్శించారు. ఇటీవల గైనకాలజీ డాక్టర్ సూపరింటెండెంట్ మధ్య గొడవలు ఆయన సంగతి తెలిసింది. వైద్యుల మధ్య చిన్న తగాదాల వల్ల ఇష్టానుసారంగా ఒకరిపై ఒకరు ఫిర్యాదుల తోటి రోగులు ఇబ్బంది పడుతున్నారన్న సమాచారంతో హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాక్టర్లు సమయ పాలన పాటించట్లేదని ఆగ్రహించారు. ఏ డాక్టర్ 9 గంటలకు విధులకు హాజరు కావట్లేదన్నారు. రోగుల దగ్గరికి వెళ్లి అడిగితే పరిస్థితి దయనీయంగా ఉందని చెప్పారు. సరైన వైద్య సేవలందడం లేదని రోగులు ఆరోపించారు. ప్రతి రోజు 200 మంది రోగులు వైద్యం కోసం రావడం జరుగుతున్నదన్నారు. ప్రతిరోజు ఇద్దరు ముగ్గురు డాక్టర్లు వస్తున్నారని తెలిపారు. శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చించి విధులకు సమయానికి రాని వారిపై చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఉన్నతాధికారులు ఇరువురిపై త్వరగా విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసు కోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాబా షరీఫ్, కాంగ్రెస్ నాయకులు కుక్కల నరసింహ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | డిసెంబర్ 17, 2024 | www.navatelangana.com

కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దాసోహం అవుతుందని ఎంసీపీఐయూ రాష్ట్ర ర్యాదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రయివేటీకరిస్తూ కార్మికుల సంఖ్యను తగ్గిస్తున్నారన్నారు. 44 లేబర్ కోడ్‌లను కేంద్రం నాలుగు కోడ్‌లుగా మార్చి పెట్టుబడిదారి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ధీరావత్ మోహన్‌నాయక్, వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, కిరణ్, భరత్, వీరయ్య, రవీందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి సంక్షేమసంఘం భవన నిర్మాణపనులు ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం భవన నిర్మాణ పనులకు సోమవారం సంఘం అధ్యక్షులు అనుముల మధుసూదన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రెడ్డి సంక్షేమ సంఘం భవనం రెండు బ్లాకులు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ భవన నిర్మాణం పనులు పూర్తి అయితే రైతులకు ఆధునిక వ్యవసాయం పైన శిక్షణ తరగతులు, మహిళలకు వివిధ రకాల ఉపాధి శిక్షణ కోర్సులను నేర్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కంచర్ల అనంతరెడ్డి, నూకల హనుమంతరెడ్డి, పాప చెన్నారెడ్డి, మన్యం బుచ్చిరెడ్డి ,నామిరెడ్డి నరసింహారెడ్డి, సివిల్ ఇంజనీర్ మల్లారెడ్డి, నామిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎర్ర మాధ వెంకట్రెడ్డి ఉన్నారు.

ఎన్ఎంకే ఫ్యాక్టరీ రద్దు చేసేంత వరకు..

అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమిస్తాం

నవతెలంగాణ-మోతే

ఇథనాల్ ఫ్యాక్టరీ ఇచ్చిన అనుమతులు అన్నిటిని రద్దు చేసే అంతవరకు అఖిలపక్షల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని అఖిలపక్షాల నాయకులు. ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని రావి పహాడ్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అఖిలపక్ష నాయకుల ,ప్రజా సంఘాలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావి పహాడ్ గ్రామంలోనిస్తున్న కంపెనీ పనులు పూర్తయితే పరిసర గ్రామాలైన ఆత్మకూరు ఎస్ మండలంశెట్టి గూడెం కోటపాడు మోతే మండల గ్రామాలైన సర్వారం కూడలి అప్పన్నగూడెం బురకచర్ల గోల్ తండా మేకలపాటి తండా సిరికొండ గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు నివాసముంటున్న ప్రజల ఆరోగ్యం పై కంపెనీ కాలుష్యం ఎక్కువై ప్రమాదం చెబుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ



కాలుష్యం వల్ల శ్వాస చర్మ గుండె మెదడు కిడ్నీ లివర్ వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదముందన్నారు. 20 కిలోమీటర్ల వరకు మనుషులు జీవించే హక్కును కోల్పోతారన్నారు .బంగారం పంట పండి భూములు బీడుగా మారే పెను ప్రమాదం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం కలెక్టర్ జోక్యం చేసుకొని ఫ్యాక్టరీ రద్దు చేయాలని లేనియెడల అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డెవిడ్ కుమార్ అధ్యక్షతన 35 మందితో ఫ్యాక్టరీ వ్యతిరేక కమిటీని ఎన్నుకున్నారు ఈ సమావేశంలో భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వక్క వంతుల కోటేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు, సీపీఐ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, బహుజన మహాసభ జిల్లా నాయకులు నారబోయిన వెంకట్ యాదవ్, పీడీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు, రైతు సేవ సమితి జిల్లా నాయకులు నల్లెడ మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ధరణి' పోర్టల్‌పై సర్కార్ కీలక నిర్ణయం

- **రెవెన్యూశాఖ ప్రతిపాదనకు సీఎం ఆమోదం..!**

నవతెలంగాణ-మిర్యాలగూడటౌన్



అసెంబ్లీ ఎన్నికల సమయంలో ధరణి పోర్టల్ పేరు మారుస్తామని కాంగ్రెస్ చెప్పిన విషయం తెలిసింది.ధరణి పెద్ద స్కాం అని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. పోర్టల్ మారుస్తామని చెప్పారు. ఈ మేరకు పోర్టల్ పేరు మార్పుపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ధరణి పోర్టల్ స్థానంలో 'భూమాత' పేరును తీసుకొచ్చేందుకు అంగీకారం తెలిపినట్లు సమాచారం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సాగు భూముల రిజిస్ట్రేషన్లు- మ్యుటేషన్ల సేవల కోసం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌పై పెద్ద ఎత్తు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ధరణి ఎన్నికల ప్రధాన అస్త్రంగా మారగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. ధరణి ఓ అద్భుతం అని బీఆర్ఎస్ చెప్పగా.. ధరణి దోపిడీకి కేరాఫ్ అని కాంగ్రెస్ ఆరోపించింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ధరణిని రద్దు చేస్తామని అప్పటి పీసీసీ చీఫ్‌గా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పేదల చేతుల్లో ఉన్న లక్షల ఎకరాల భూమిని ధరణి పోర్టల్ పేరుతో మళ్లించారని ఆరోపించారు. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో తాజాగా రేవంత్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌పై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

ధరణి పేరును భూమాతగా మార్చేందుకు రేవంత్ సర్కార్ డిసైడ్ అయింది. ఈ మేరకు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో ఆర్వోఆర్-2024, ధరణి అంశాలపై ఆదివారం సమీక్షా సమావేశం జరగ్గా.. పోర్టల్ పేరు మార్పు ప్రతిపాదనకు సీఎం రేవంత్ ఆమోద ముద్ర వేసినట్లు తెలిసింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2017 సెప్టెంబరు వరకు భూ దస్త్రాల నిర్వహణ అంతా మా భూమి(వెబ్ ల్యాండ్) పోర్టల్లోనే జరిగేది. అప్పటి వరకు స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లు జరిగేవి. మ్యుటేషన్లు మాత్రం ఎమ్మార్వో కార్యాలయాల్లో పూర్తిచేసేవారు.

అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2017-18 మధ్య భూ దస్త్రాల ప్రక్షాళన (LRUP) నిర్వహించింది. పంట పెట్టుబడి సాయం రైతుబంధు పంపిణీ కోసం.. రైతుల వద్ద ఉన్న భూ దస్త్రాలను రెవెన్యూశాఖకు చెందిన మాతృ దస్త్రాలతో పోల్చింది. అనంతరం ఆ సమాచారాన్ని భూ నిర్వహణ విధానం (TSLRMS)లో నమోదు చేశారు. అక్కడి నుంచి భూమికి సంబంధించిన వివరాలు ధరణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేశారు. 2020 అక్టోబరు 29న ధరణి పోర్టల్ రైతులకు అందుబాటులోకి వచ్చింది. ఇందులో మొత్తం 33 రకాల సాఫ్ట్‌వేర్ మాడ్యూళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. భూ సమస్యలున్న వారు పూర్తిగా ఈ మాడ్యూళ్ల ద్వారానే దరఖాస్తు చేసుకునే విధానాన్ని అమలు చేశారు. అయితే ఈ విధానం ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏ మాడ్యూల్ ఏ సమస్యకు అనే విషయంపై అవగాహన రైతులకు లేకపోవటంతో పదేపదే ఖర్చు పెట్టుకొని దరఖాస్తులు పెట్టుకున్నారు. అయినా భూ సమస్యలకు పరిష్కారాలు లభించక మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగి రైతులు విసిగిపోతున్నారు. దీంతో ధరణి పోర్టల్‌ను రద్దు చేసి మాడ్యూళ్ల సంఖ్యను 14లోపు కుదించాలని తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్ పేరును ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా 'భూమాత'గా మార్చేందుకు నిర్ణయం తీసుకున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో గట్టు శ్రీరాములు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లా డుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని చెప్పారు.రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,కౌన్సిలర్లు బాబాషరీఫ్,కొయ్యడ సైదులు, కాంగ్రెస్‌నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్,షాదీఖాన చైర్మెన్ కరీం,మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల వెంటనే పదివేల వరకు వేతనం పెంచాలని శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ధర్నా రెండు రోజులపాటు నిర్వహిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఉండేటువంటి కార్మికులకు నెలకు పదివేల వేతనం ఇస్తానని ఎన్నికల మేని ఫెస్టోలో పెట్టారు కానీ కానీ గత ప్రభుత్వం పెంచిన 2000 రూపాయలు సూర్యాపేట జిల్లాలో కొన్ని ప్రాంతాలలో వేతనాలు ఇచ్చారు,కొన్ని ప్రాంతాలలో అవి కూడా ఇవ్వని పరిస్థితి ఉన్నదని తెలిపారు. మూడు వేల రూపాయల వేతనం ఇస్తానన్న ప్రభుత్వం గత ఆరు నెలలుగా పెండింగ్లోనే ఉంచిం దన్నారు. 9 ,10 తరగతులకు 9 నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని కనీసం పూర్తి వేతనాలు కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మి పట్టణ కార్యదర్శి సాయికుమార్ తిరుపమ్మ జయమ్మ సుమిత్ర శైలజ వెంకటమ్మ శివ పార్వతి వరలక్ష్మి తాళ్లూరి లక్ష్మి జాన్వి పతాని దుర్గ సంధ్య సిఐటియు పట్టణ కార్యదర్శి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మినీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను అందుబాటులోకి తీసుకురావాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మినీఫుట్ బాల్ గ్రౌండ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల గేటు వద్ద బీఆర్ఎస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడారు. భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంను గత ప్రభుత్వం హయంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీ సహకారంతో గుట్టను తొలగించి మైదానం లో మట్టిని నింపి చదును చేశారన్నారు. మినీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను నిర్మించడం జరిగిందన్నారు. దానిని వెంటనే అందుబాటులోకి తెచ్చి గత ప్రభుత్వంలో అన్ని క్రీడల కోసం వాకింగ్,రన్నింగ్ ట్రకులకు సంబంధించిన ఎస్టిమేషన్లను గతంలో ప్రభుత్వానికి నివేదించామన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని భువనగిరి పట్టణంలోని క్రీడాకారులకు, వాకర్స్‌కు వెంటనే అందుబాటులోకి వచ్చే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆంజనేయులు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కిరణ్, మండల అధ్యక్షులు పాండు, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, పి.స్వామి, నాయకులు అశోక్, భిక్షపతి పాల్గొన్నారు.



వరకట్న వేధింపుల కేసులో భర్తకు రెండేండ్ల 8 నెలల జైలు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరకట్న వేధింపుల కేసులో ఫ్యామిలీ కోర్టు కమ్ థర్డ్ ఏ డీజే జడ్జి నిందితులు భర్తకు రెండు సంవత్సరాల ఏనిమిది నెలలు, అత్తకు ఒక సంవత్సరం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధితురాలు నకిరేకల్ పట్టణానికి చెందిన ఏలే భావాని, నల్లగొండ పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన ఏలె హరీష్ తో 2017 లో వివాహం చేసుకోగా వివాహ సమయంలో పెద్దల సమక్షంలో కొంత కట్నం ఇవ్వగా అనంతరం కొన్ని రోజుల తర్వాత నిందితుడు చెడు వ్యసనాలకు అలవాటు పడి అదనపు కట్నం కొరకు మానసికంగా శారీరకంగా వేదించగా నకిరేకల్ పోలీస్ స్టేషన్ నందు సీఆర్ నెంబర్ 63/2020 ఎస్సీ నెంబర్ .259/2021 U/S 498 (A) 324,313 IPC సెక్షన్ 3&4 of DP Act ప్రకారం నిందితుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్:వి. బాలగోపాల్ సిఐ గారు ఛార్జ్ షీట్ కోర్టుకి అందజేయగా నేడు గౌరవ ఫ్యామిలీ కోర్టు కమ్ 3rd ADJ జడ్జి దుర్గాప్రసాద్ గారు నిందితుడు భర్తకి 2 సంవత్సరాల 8 నెలల జైలు రూ. 5000 జరిమానా, అత్తకు 1 జైలు శిక్ష సంవత్సరం రూ.5000 విధించడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో సరిఅయిన ఆధారాలు సేకరించి సాక్షాలను కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వి. బాలగోపాల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఏపీపీ జవహర్ లాల్, ప్రస్తుత ఎస్ హెచ్ ఓ రాజశేఖర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కోర్ట్ కానిస్టేబుల్ సుధాకర్, కోర్టు లైనింగ్ ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ పి నరేందర్, కానిస్టేబుల్ మల్లికార్జున్‌లను ఎస్ పీ అభినందిచారు.

లాటరీ ద్వారా ఎంపికైన 'డబుల్'ఇండ్లను లబ్దిదారులకు స్వాధీనపరచాలి

- **మౌలిక సదుపాయాలకు నిధులు కేటాయించాలి**
- **23న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేయబడిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపరచాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు స్వాధీనపరచాలని, మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ 2017లో అప్పటి ప్రభుత్వం నల్గొండ పట్టణం ఇల్లు లేని పేదల కోసం 552 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం ప్రారంభించిందని అన్నారు. 2023 జూలైలో నల్గొండ పట్టణంలో ఇల్లు లేని పేదలందరూ దరఖాస్తు చేయగా విచారణ చేసి అర్హులను ఎంపిక చేసినదని తెలిపారు. వార్డుల వారీగా అధికారులు ప్రజాప్రతినిధుల సమక్షంలో వీడియో రికార్డ్ చేస్తూ అర్హులందరినీ లాటరీ పద్ధతిలో 552 లబ్ధిదారులను గుర్తించిందని కానీ వారికి ఇప్పటివరకు స్వాధీనపరచలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ మౌలిక సదుపాయాలు అంతర్గత రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. లబ్దిదారుల తరఫున సీపీఐ(ఎం) అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించి పనులు పూర్తిచేసి స్వాధీన పరచాలని కోరామని గుర్తు చేశారు. 2017లో నిర్మాణం అయినందున శిథిలావస్థకు చేరుతున్నవని అవి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని కిటికీలు దర్వాజలు చోరీకి గురవుతూ కోట్ల రూపాయలు కట్టిన



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు అర్హత కలిగి ఇండ్లు లేక పేదలు అవస్థలు పడుతున్నారని రోజువారి పనులు చేసుకునే నిరుపేదలు అయిన వీరు ఇంటి అద్దెలు కట్టలేక కుటుంబాలు గడుపుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని జోక్యం చేసుకొని డబుల్ బెడ్రూమ్ ఇల్లు సందర్శించాలని అక్కడ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర మౌలిక సదుపాయాల కల్పించి లాటరీ ద్వారా ఎంపికైన లబ్దిదారులకు స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదే నరసింహ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, గంజి నాగరాజు, లబ్దిదారులు ఎస్కే లతీఫ్, లక్ష్మమ్మ, గుండ్ల స్వరూప, యాదమ్మ, సంతోష్, ఝాన్సీ, ఎండి సుల్తాన్, అలివేలు, జాంగిర్, గణేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

చిమ్ముల నర్సింహారెడ్డి 20 వ వర్ధంతి

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని ప్యారారం గ్రామ మాజీ జెడ్పీటీసీ చిమ్ముల నర్సింహారెడ్డి 20 వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 42 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, షూ, టై, బెల్టు అందజేశారు.గ్రామదాతల సహాయంతో 24 బెంచీలను డీఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా పాఠశాలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు స్నేహలత, జీఎంఎం అధ్యక్షురాలు విజయలక్ష్మి, సురేష్‌రెడ్డి, సుధీష్ట, సుజాత, లిఖిత, సాయిత్ రెడ్డి,మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, సింగల్‌విండో చైర్మెన్ బాలనర్సింహ, మండల నాయకులు పోలగౌని వెంకటేష్‌గౌడ్,మచ్చ శ్రీనివాస్ గౌడ్,గొడుగు చంద్రమౌళి, జూపల్లి భరత్, కట్ట శ్రీకాంత్‌గౌడ్, దండు యాదగిరి, కూరవెంకటేష్, రాజుయాదవ్, మహేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, గ్రామస్తులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు భోజనం చేస్తున్న త్రిబుల్ ఆర్ బాధితులు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



త్రిబుల్‌ఆర్ బాధితులు రైతులు చౌటుప్పల్ ఆర్డీవో కార్యాలయం ముందు కూర్చుని నిరసనగా అక్కడే భోజనం చేశారు.సోమవారం చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయానికి రాకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ త్రిబుల్‌ఆర్ బాధితులు ధర్నా నిర్వహించారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరంలో పోవాల్సిన అలైన్మెంట్ 28 కిలోమీటర్లకు తగ్గించి చౌటుప్పల్ పట్టణాన్ని రెండు భాగాలుగా విడగొట్టారని నిరసిస్తూ గత నెల రోజులుగా ఆర్డీఓ,తహసీల్దార్, కలెక్టర్,మంత్రి, ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినా లాభం లేదని విసుగుపోయి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అప్పటికి ఆర్డీవో రాకపోవడంతో మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి త్రిబుల్ ఆర్ బాధితులను పట్టించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డబ్బేటి రాములుగౌడ్,సందగల్ల మల్లేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని కనబరచాలి

- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం కప్ క్రీడా పోటీలలో పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈనెల 16 నుండి 21 వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతేకాక సీఎం కప్ క్రీడా పోటీల ప్రారంభ సూచకంగా క్రీడా పతకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో రాణించే విధంగా శిక్షణ ఇవ్వడమే సీఎం కప్ క్రీడా పోటీల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. అందువల్ల క్రీడాకారులు వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ కబడ్డీ బాల బాలికల సెలక్షన్స్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో ఈనెల 19 తేది గురువారం ఉదయం 10 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో, జిల్లా కబడి అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల, బాలికల, జూనియర్ సెలక్షన్ నిర్వహించ నున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య మండల కేంద్రంలో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడా కారులు 12/01/2005 అనం తరం జన్మించిన వాళ్లై ఉండాలని సూచిం చారు. ఆధార్ కార్డు, ఎస్సెస్సీ మెమోతో రావాలని కోరారు. బాలికలు 65 కిలోలలోపు, బాలులు 70 కిలోల బరువు లోపల ఉండాలని సూచించారు.

పుష్ప-2 ప్రీమియర్‌షో తోపులాటలో గాయపడ్డ శ్రీ తేజ్‌ని పరామర్శించిన బండ్రు శోభారాణి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పుష్ప-2 ప్రీమియర్ షోలో తోపులాట త్వరగా తీవ్రంగా గాయపడ్డ శ్రీ తేజ్ హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా , రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కులి ఐలయ్య పరామర్శించారు. పుష్ప-2 సినిమా రిలీజ్ సందర్భంగా మొదటి రోజు హైదరాబాద్ సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కొడుకు శ్రీతేజ్ ను కిమ్స్ హాస్పిటల్‌కు వెళ్ళి పరామర్శించిన అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కులి ఐలయ్య యాదవ్ , కాచం సత్యనారాయణ తో కలిసి బండ్రు శోభారాణి మాట్లాడారు.తల్లితో పాటు తొక్కిసలాటలో చిక్కుకుపోయి ఆస్పత్రి పాలైన శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం విషమంగానే ఉందని డాక్టర్లు చెబుతున్నారని, ఈ దుర్ఘటనకు కారణమైన అల్లుఅర్జున్‌ను తన కుటుంబ సభ్యులు, సినీ ఇండస్ట్రీలోని సెలబ్రిటీలు ఒక్కొక్కరు ఆగమేఘాల మీద వచ్చి పరామర్శిస్తున్నరని పేర్కొన్నారు.కానీ తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పడంలో విఫలం చెందారని విమర్శించారు. సినిమా ఫీల్డ్‌లో ఉన్న సినిమా హీరోలు కూడా తమ అభిమానులు ఎవరైనా ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కుంటే మానవత్వంతో ఆలోచించి వారికి అండగా ఉండి ఆదుకొని పూర్తి భరోసా ఇవ్వాలని హితవు పలికారు.



అభివృద్ధి ప్రగతిలో చౌటుప్పల్ మున్సిపాలిటీ

- **మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు**

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు చెప్పారు. సోమవారం లక్కారం 8వవార్డులో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నేతృత్వంలో చౌటుప్పల్‌ను మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ సర్పంచ్ పాశం సంజయ్, బాబు, మండల నాయకులు గుండెబోయిన రవికుమార్ యాదవ్, వార్డు అధ్యక్షులు పాశం శ్రీను, నందగిరి యాదయ్య, కౌన్సిలర్ బాబాషరీఫ్, షాదీఖాన చైర్మెన్ కరీం, ఆకుల యాదిరెడ్డి, గుండెబోయిన ఐలయ్య,గుండె బోయిన మహేష్ యాదవ్,దోమ్మాటి దయాకర్‌రెడ్డి, ఎర్ర శంకర్ బద్రి బాలరాజ్,దంటిక లింగస్వామి, పాశం కృష్ణ నారగోని శంకరయ్య, నందగిరి వెంకటేశం, పాశం వెంకటేశం, పాశం జానీ, అంకురి భాస్కర్, ఎర్ర దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



గౌరెల్లి-భద్రాచలం రోడ్డు నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు భూమి ఇవ్వాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

గౌరెల్లి భద్రాచలం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు భూమి లేదా ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న మార్కెట్ ధర ప్రకారంగా రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రానికి ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం మార్కెట్‌లో భూమి ధరలు కోట్ల రూపాయిలు ఉంటే ప్రభుత్వం రైతులకు ఎకరాకు రూ.7 లక్షలిస్తామన్నారన్నారు.కానీ రైతులు తమ భూములను ఇవ్వమని చెప్పడంతో దానికి మూడురెట్లు ఇస్తామంటున్నారన్నారు.కానీ పోచంపల్లి, వలిగొండ మండలాల.రైతులు మొత్తం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.భూమిని కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందన్నారు. కనీసం ప్రభుత్వం ఓపెన్ మార్కెట్ ధర కట్టించి రైతులను ఆదుకోవాలని కోరారు. అలాంటి భూమిని రోడ్డుపేరుతో భూములు రోడ్డు నిర్మాణంలో కోల్పోవడం వల్ల రైతులు రోడ్డు న పడే అవకాశం ఉందన్నారు.భూమికి బదులు భూమి లేదా ఓపెన్‌మార్కెట్ ధర రైతులకు చెల్లించాలని కోరుతూ గౌరెల్లి భద్రాచలం రోడ్డులో భూములు కోల్పోతున్న రైతుల సమస్యలు ముఖ్యమంత్రితో చర్చించి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల, పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండలకార్యదర్శివర్గసభ్యులు ప్రసాదం విష్ణు, మంచాలమధు, గూడూరు బుచ్చిరెడ్డి,మండల కమిటీ సభ్యులు నేలకంటి జంగయ్యపత్తిభిక్షపతి, సామ జంగారెడ్డి ,పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షులుగా పబ్బతి వెంకటేశ్‌గౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన పబ్బతి వెంకటేశ్‌గౌడ్ జిల్లా గౌడ ఐక్య సాధన సమితి యువజన విభాగానికి అధ్యక్షులుగా ఎన్నికయ్యారని రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్ నియామకపత్రాన్ని సోమవారం అందజేశారు.నాపై నమ్మకం ఉంచి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించిన అంబాల నారాయణగౌడ్‌కు వెంకటేష్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.



5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

మంగళవారం | డిసెంబర్ 17, 2024 | www.navatelangana.com

చిన్న మల్లయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన జాలచిన మల్లయ్య కరెంటు షాక్‌తో మృతి చెందారు. సోమవారం బిజీఆర్ ఫౌండేషన్ ప్రతినిధి బచుపల్లి రామలింగారావు ఆధ్వర్యంలో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పిఎసిఎస్ డైరెక్టర్ గోడేటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొ ల్లెద్దు లక్ష్మయ్య, నాయకులు పూల శ్రీకాంత్, చింతల శ్రీను, పెరుమాల నాగయ్య, కట్టా ధనరాజ్, బి మునీందర్ రావు, పెద్దమేతర వెంకన్న, నకరేకంటి అంజయ్య, గాదరి రాఘవులు, హనుమంతు, పిల్లలమర్రి రవి, కందికంటి ఎల్లయ్య తదితరులు ఉన్నారు..

ఆహారపు అలవాట్లపై అవగాహన

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పాముకుంటలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా 'ఆరోగ్యకరమైన ఆహారం కోసం చిట్కాలు' అనే అంశంపై సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు, అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, ఇతర ఆహారపు అలవాట్ల గూర్చి విద్యార్థులకు అవగాహన కలిగించారు. అనంతరం విద్యార్థులకు వివిధ ఆహారపు అలవాట్ల పై క్విజ్ కార్యక్రమం నిర్వహించి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, ఐజీడీ జిల్లా కోఆర్డినేటర్ ప్రవీణ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఢిల్లీ నుండి వర్చువల్‌గా డాక్టర్ ప్రదీప్ స్క్రీన్ ద్వారా అనేక ఆరోగ్య చిట్కాలు వివరించారు.ఈ కార్యక్రమం లో ఇన్‌చార్జి పి.సత్యానంద్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాడి తప్పిన మున్సిపల్ పాలన

- 11 నెలలుగా జరగని సమావేశం
- ఆధిపత్యంతో జరగని కౌన్సిల్
- వచ్చే నెలలో ముగియనున్న కౌన్సిల్ గడువు

నవతెలంగాణ-మిర్యాలగూడ

బంధ్లు ఓడలవుతాయి.... ఓడలు బండ్లవుతాయి అనే నానుడి మాట మిర్యాలగూడ మున్సిపాలిటీలో కార్యరూపం దాల్చింది. ప్రభుత్వం మారడం, కౌన్సిల్లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్యే కావడంతో మున్సిపాలిటీలో రాజకీయం ఒక్కసారిగా మారిపోయింది. దిక్కుతోచని పరిస్థితిలో ప్రాబల్యం కాపాడుకునేందుకు కాంగ్రెస్ నాయకత్వం వ్యతిరేకించినప్పటికీ మున్సిపల్ చైర్మెన్ అతని అనుచర కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి చేరికను ఎమ్మెల్యే గట్టిగా వ్యతిరేకించినప్పటికీ రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు అంగీకరించారు. దీంతో ఎమ్మెల్యే చైర్మన్ మధ్య రోజు రోజుకు వర్గ విభేదాలు పెరిగిపోతున్నాయి. మున్సిపాలిటీలు చైర్మెన్ పెత్తనం లేకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని ప్రచారం నడుస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచిన మిర్యాలగూడ మున్సిపాలిటి అభివృద్ధికి నోచుకోకుండా అబాసుపాలవుతుంది. పచ్చదనం-పరిశుభ్రతపై దేశ స్థాయిలో అవార్డు పొందిన మున్సిపాలిటిలో ఆదిపత్య పోరు సాగుతుంది. పైచేయి కోసం ఎవరికివారే ప్రయత్నాలు చేస్తుండడంతో అధికారులు, సిబ్బంది సైతం ఆ బడా ప్రజాప్రతినిధి మాటనే చెల్లుబాటు అవుతానందని చర్చ సాగుతోంది. మున్సిపల్ పాలకవర్గంలోని చైర్మన్ ఇన్నాళ్లు పెత్తనం చేశాడని ఇప్పుడు బాగైందని అతని మనుగడ ఇక కనుమారుగే అని ప్రచారం నడుస్తుంది.

11నెలలుగా జరగని మున్సిపల్ సమావేశం...

2024 ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ సమావేశం 11నెలలుగా వాయిదా పడుతూ వస్తుంది. ఏప్రిల్, మే నెలలో పార్లమెంట్ ఎన్నికలు రావడంతో ఆ సమయంలో సమావేశం నిర్వహించేందుకు వీలు కాలేదు. ఎన్నికల తరువాత సమావేశం నిర్వహించడంలో ఆధిపత్య పోరు అడ్డుతగిలింది. ఒకరికి తెలియకుండా ఒకరు సమావేశ తేదీలను ప్రకటించారు. ఆ సమావేశాలు వాయిదా పడ్డాయి. మరి కొన్ని సార్లు ప్రజా ప్రతినిధుల అణుచర వర్గాలు సమావేశాలు జరగకుండా అడ్డు పెట్టినప్పటికీ సరైన కోరం లేకపోవడంతో వాయిదా వేయాల్సి వచ్చింది. చివరగా ఇటీవల గత నెల నవంబర్‌లో సమావేశం నిర్వహించినప్పటికీ అధికార పార్టీకి చెందిన 22 మంది కౌన్సిలర్లు ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపి సమావేశాన్ని బైకాట్ చేశారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాకపోవడంతో చివరికి ఈ సమావేశం కూడా వాయిదా పడింది. మరో నెల రోజుల్లో కౌన్సిల్ పాలకవర్గం పాలన ముగియడంతో ఈనెల చివర లేదా వచ్చే నెలలో సమావేశం పెట్టే అవకాశం ఉంది. ఈ సమావేశాన్ని సైతం నడవకుండా ఉండే విధంగా అధికార పార్టీలోనే రెండు వర్గాల కౌన్సిలర్లు ముందస్తుగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.



ఆమోదానికి నోచుకోని అజెండా....

గత 11 నెలలుగా అనేక అంశాలపై మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం కోసం అజెండాను ప్రతిపాదించినప్పటికీ ఆమోదం పొందడం లేదు. మొత్తం 60 అంశాలపై అజెండాను రూపొందించి సమావేశాల్లో ప్రస్తావించగా అందులో కేవలం మున్సిపల్ చెత్త సేకరించే ఆటో డ్రైవర్లకు మాత్రమే జీతాలు ఇవ్వాలని, ఆ ఒక్క అంశానికే ఆమోదం తెలిపినట్లు మిగిలిన అంశాలను వ్యతిరేకించారు. దీంతో అనేకమార్లు ఆ అజెండా ఆమోదం పొందకుండానే పోయింది. ఇందులో ప్రధానంగా డంపింగ్‌యార్డులో వ్యర్థాలను ఉపయోగించుకొని వర్మి కంపోస్ట్ తయారు చేసి దాని ద్వారా ఆదాయం పొందే మార్గం ఉంది. అదేవిధంగా పట్టణంలో పెండింగ్‌లో డ్రైనేజీ, రోడ్లు, వీదిదీపాల పనులు, అమృత్ పథకం కింద 11 నీటి ట్యాంకుల ఏర్పాటు, ప్రధాన మురుగు కాల్వల్లో పూడిక తీసివేతతోపాటు అనేక ప్రధాన అంశాలు ఉన్నాయి. అవన్ని కూడా ఇప్పటివరకు ఆమోదం పొందలేకపోతున్నాయి. దీంతో అధికారులు ఏంచేయాలో తోచని పరిస్థితిలో ఉన్నారు.

సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నాం...

గత 11నెలలుగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరగని విషయం వాస్తవమే. మూడునాలుగు సార్లు సమావేశం జరిపాం. సభ్యుల నిరసనలు, కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశాం. త్వరలో సమావేశం జరిపి అజెండా ఆమోదం పొందే విధంగా చర్యలు తీసుకుంటాం.

ఎండి.యూసుఫ్ (మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ)



ప్రశాంత వాతావరణంలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణ

- గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ పట్టణ కేంద్రంలోని ది నల్గొండ పబ్లిక్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సోమవారం పరిశీలించి మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ -2పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా 87 పరీక్ష కేంద్రాల వద్ద దాదాపు 600 మంది సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండకుండా చూడాలని, పోలీసు అధికారులకి సిబ్బందికి సూచించారు. అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు,అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎస్పీ తెలిపారు.

రాజపేట ఉన్నత పాఠశాలకు తరగతి గది నిర్మించి బహూకరించిన పూర్వ విద్యార్థులు

- 46 ఏండ్ల తర్వాత కలిసిన స్నేహితులు

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రమైన రాజపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1977-78 ఎస్ఎస్‌సీ పూర్వ విద్యార్థులు కలిసి తరగతి గదిని నిర్మించి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాల ఆవరణలో గడిపి చదువుకున్న సమయంలోని పాత మధుర జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.పాఠశాలను వదిలి 46 సంవత్సరాలు పూర్తయి విద్యాబుద్ధులు సంస్కారం క్రమశిక్షణ నేర్చుకున్న అదే పాఠశాలకు అమ వంతు సహకారం చేయడం సంతోషంగా ఉందన్నారు.పాఠశాలకు మున్ముందు మరిన్ని సేవలు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంత అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు.1977-78 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల నిర్మించిన తరగతి గదిని పూర్వ విద్యార్థి సందిల రాములు ప్రారంభించారు. తరగతి గదిలో అవసరమైన వసతుల ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు. విద్యార్థులు ఇష్టంతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు గుర్తింపు తీసుకొచ్చి లక్ష్యం సాధించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు మోటివేషన్ చేస్తూ ఉపన్యాసించారు. 46 ఏండ్ల తర్వాత 60 ఏండ్లు దాటిన ఈ పూర్వ విద్యార్థులందరూ ఆనందంగా గడిపి కలిసి భోజనాలు చేశారు.1977-78 పూర్వవిద్యార్థులు ఆదర్శంగా నిలిచారని అభినందనీయులని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి, ప్రస్తుత ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంతులు కొనియాడారు.పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులందరూ పూర్వ విద్యార్థులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

తండ్రి బతికుండగానే అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న పెద్దకొడుకు

- న్యాయం చేయాలని మిగిలిన ముగ్గురు కొడుకులు కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-రాజపేట

తండ్రి పోకల చంద్రయ్య మరణించక ముందే వీరాసత్ ద్వారా రెవెన్యూ అధికారులతో కుమ్ముకైన పెద్దకొడుకు నాగభూషణం భూమికా చేశారని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు మిగిలిన ముగ్గురు కొడుకులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన పోకల చంద్రయ్య కు సంబంధించిన 2-12 ఎకరాల భూమిని చంద్రయ్య పెద్ద కొడుకు పోకల నాగభూషణం మిగిలిన ముగ్గురు రాములు, నరసయ్య, కిషోర్ లకు సంబంధం లేకుండానే పెద్ద కొడుకు రెండెకరాల 12 గుంటలు కాజేశారని చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన లేఖలో పేర్కొన్నారు.

ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీ వెంకటేశ్వర దేవాలయం రెడ్డి కాలనీ కోదండ రామాలయంలో సోమవారం ఘనంగా ధనుర్మాస ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సూదిని వెంకటరెడ్డి ,ఉపాధ్యక్షులు చెన్నూరు వేణుగోపాల్ రావు, గోదాటి నాగలక్ష్మి ప్రధాన కార్యదర్శి కన్నెగొండ్ల రంగయ్య, సహాయ కార్యదర్శి పి శ్రీనివాస్, తీగల రమాదేవి కార్య నిర్వహణ కార్యదర్శి కాసుల సత్యం కోశాధికారి శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రూప్-2 అభ్యర్థులకు ఉచితంగా భోజన సౌకర్యం



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నేతృత్వంలో జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలకు మిర్యాలగూడ పట్టణానికి వివిధ ప్రాంతాల నుంచి అభ్యర్థులు తరలివచ్చారు. మిర్యాలగూడ పట్టణ శివారు రియాన్ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద అల్ మదీనా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ముఫ్తి ఉమర్ అఖిల్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు (అభ్యర్థుల)ను ఉచితంగా భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ రఫీయుద్దీన్, హఫీజ్ రఫీక్ ఖాన్, ముఫ్తి ఇషాక్ సలీం, ఉడుతూ రహినమాయే దక్కన్ రిపోర్టర్ సయ్యద్ నాసరుద్దీన్, హఫీజ్ యూసుఫ్, నవాజ్ ఖాన్, మోహిద్, అబ్దుల్ ఆహాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా సామగ్రిని పంపిణీ చేసినట్లు ఎంఈఓ మేక నాగయ్య తెలిపారు. సోమవారం మండలంలోని మంగళపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తాటికల్ ఉన్నత పాఠశాల నకిరేకల్ గర్ల్స్ బాలికల ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 50 వేల విలువచేసే క్రీడా సామగ్రిని మంగళపల్లి వాస్తవ్యులు మదన్మోహన్ రేపాల అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిచినేపల్లి ప్రకాశరావు, లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ మోహన్ రెడ్డి, నవ్య క్లబ్ అధ్యక్షులు ఎస్ రమాదేవి, సెంటినియల్ క్లబ్ అధ్యక్షులు సోమేశ్, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కందాల పాపి రెడ్డి, చైర్మన్ రామ్మోహన్ రావు, ప్రత్యేక ఆహ్వానితులు గుడిపూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జోరుగా నాసిరకం పురుగు మందుల విక్రయాలు

- మామూళ్ళ మత్తులో అధికారులు
- నష్టపోతున్న రైతులు

మండలంలో జోరుగా నాసిరకం పురుగుమందు విక్రయాలు కొనసాగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.వేసంగి సీజన్ ప్రారంభమైంది.ఇప్పటికే రైతులు వరి నారుమళ్లు చల్లుకున్నారు.నారుమళ్లు ఏపుగా పెరిగేందుకు తెగుళ్ళ బారిన పడకుండా వుండేందుకు సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.ప్రస్తుత పరిస్థితిల్లో నారుమడి మొదలుకొని పంటలు కోతకు వచ్చే వరకు పంటల పై పురుగు మందులను పిచికారీ తప్పనిసరిగా మారింది.రైతుల అవసరాలను ఆసరాగా చేసుకొని వందల సంఖ్యలో డొల్ల పురుగు మందుల కంపెనీలు వెలిశాయి.దీంతో అసలేదో.. నకిలీ ఏదో తెలియక రైతులు తికమక పడుతున్నారు.



నవతెలంగాణ-మునగాల

మండలంలో ఊరూర పుట్టగొడుగుల్లా పెస్టిసైడ్ షాపులు పుట్టాయి.కొన్ని మందుల దుకాణాల్లో యథేచ్ఛగా నకిలీ పురుగు మందులు విక్రయాలు జరుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు.అనేక ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్ దుకాణాల్లో నకిలీ విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి రైతులు మోసపోతున్నారు.వారి వద్ద వున్న మందులనే రైతులకు అంటగట్టి నిండా ముంచుతున్నారు. అధిక లాభాలు వచ్చే నాసిరకం కంపెనీ మందులను డీలర్లు స్టాకులు పెట్టి రైతులకు విక్రయిస్తున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మ కు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండి పడుతున్నారు.అప్పుడప్పుడు వ్యవసాయ శా ఖ అధికారులు తనిఖీ లు నిర్వ హించినా కల్తీల బాగోతాలు వెలు గు చూడక పోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారుల తనిఖీలు మొక్కుబడిగా సాగు తున్నాయనే విమర్శలున్నాయి. అక్రమ వ్యాపారాలను అడ్డుకోవా ల్సిన వ్యవసాయ అధికారులు అవేమి పట్టించుకోవటం లేదు.దుకా ణ దారుల నుండి నెల నెల లేక సీ జనల్ వారిగా మామూళ్ల దండు కొంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.షాపు యజమానుల నుంచి వేలకు వేలు లంచాలు తీ సుకొని షాపుల వైపు కన్నెత్తి కూ డా చూడటం లేదు.పేరుకు మాత్రం ఆకస్మిక తనిఖీలు చేశామని ఫోటోలు దిగి ప్రకటన ఇచ్చుకోవ డం వీరికి అలవాటు గా మారింది. జిల్లా అధికారులు తనిఖీలకు వచ్చే అవకాశం వుంటే షాపు యజమానులకు ముందుగానే తెలిసి పోతుంది.ఆ సమాచారాన్ని కింది స్థాయి అధికారులే షాపు యజమానులకు చెరవేస్తుంటారనే చర్చ జరుగుతుంది.దీంతో దుకాణదారులు దొంగ సరుకును దొరకనియ్యకుండా జాగ్రత్తలు పడుతున్నారు. అధికారుల అండదండలతో నే నకిలీ క్రిమి సంహారక మందుల విక్రయాల జోరు కొనసాగుతుంది .పంటలపై వచ్చే తెగుళ్ళ నివారణకు పలుమార్లు మందులను పి చికారి చేసినా ఫలితం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కలుపు మందు నుంచి సుడి దోమ తెగులు వరకు మార్కెట్‌లో అన్ని నకిలీలే అమ్ముతున్నారు.నకిలీ మందులను కొనుగోలు చేసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ఒకే రోగానికి ఒకటి నుంచి నాలుగు దఫాలు మందులు కొట్టి దండగల పాలౌతున్నారు.సస్యరక్షణ చర్యల కోసం వేలకు వేలు ఖర్చులు చేసినా రైతుకు ఫలితం దక్కని పరిస్థితి దాపురించింది.వాతావరణ పరిస్థితులు అ నుకూలించక పోవడంతో పంటలపై చీడపీడలు అధికమౌతున్నా యి.పత్తి,మిర్చి,వరి పంటలపై నివారణ చర్యలు తప్పని సరైంది. కాంప్లెక్స్,నత్రజని ఎరువుల పెట్టుబడి కంటే మించి తెగుళ్ళ నివార ణ ఖర్చులే తడిసి మోపెడవుతున్నాయని రైతులు మొత్తుకుంటున్నారు. మండలంలో ఈ ఏడాది వానాకాలంలో 21వేలా118ఎకరాల్లో వరి,6906ఎకరాల్లో పత్తి,కూరగాయలు 1063ఎకరాల్లో, పెసర,కంది 502ఎకరాల్లో,పండ్ల తోటలు 1048ఎకరాల్లో రైతులు పంటలు ను సాగుచేశారు.ఒక ఎకరా వరి పంటపై 7 నుంచి 10వేల వరకు, పత్తి పంటల తెగుళ్ళ నివారణకు 10వేల వరకు పురుగు మందుల కోసం రైతుకు ఖర్చులు అవుతున్నాయి.పురుగు మందుల బిజినెస్ ప్రతి సీజన్‌లో కోట్ల రూపాయలలో సాగుతుంది. రైతులు మాత్రం ఆర్థికంగా దివాలా తీస్తున్నారు.నాసిరకం మందుల విక్రయాల పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

జిల్లాస్థాయి బేస్ బాల్ క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంప్ పాఠశాలలో సోమవారం సీఐ చరమందారాజుతో కలిసి మున్సిపల్ వైస్‌చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి బేస్‌బాల్ జిల్లా స్థాయి క్రీడల ఎంపిక కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ పట్టణంలో అత్యాధునిక హంగులతో గల ఇండోర్ స్టేడియం త్వరలో శంకుస్థాపన చేసుకోవడం జరుగుతుందన్నారు జిల్లాస్థాయి బేస్‌బాల్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు క్రీడలలో నైపుణ్యం ప్రదర్శించి మంచిపేరు ప్రఖ్యాతలను సంపాదించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ రామచంద్రం,ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆజంబాబ, హుజూర్‌నగర్,గరిడేపల్లి మండలాల ఎంఈఓలు సైదానాయక్,శత్రునాయక్,హెచ్ ఎం బీరెల్లి శ్రీనివాసరెడ్డి,పీఈటీలు విశ్వగ్నశ్రీ జనార్దన్‌రెడ్డి, సునీల్, హుస్సేన్, అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాముల మండల మహా పడిపూజ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం సింగం వెంకన్న ఆధ్వర్యంలో 18 వ అయ్యప్ప స్వాములు మండల మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

ఐశ్వర్య సాయి మందిరంలో ఆదివారం రాత్రి సాయి స్వాముల మండల పూజ జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ భక్తులను ఉదశించి మాట్లాడారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

బొలెరో వాహనం ఢీకొని ఒకరు మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ- పెద్దవూర

బొలెరో వాహనం ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దవూర మండలం లో సోమవారం చోటు చేసుకుంది. పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని పోతునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఏనేమీది గూడెం గ్రామానికి చెందిన ఎరుకల గోపయ్య (55) మరియు కొమ్మగోని మల్లయ్య (50) అనువారు కలిసి టీవీఎస్ ఎక్సల్ ద్విచక్ర వాహనం పై ఎనిమీది గూడెం నుంచి పెద్దవూర వైపు వస్తుండగా,సుమారు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో పెద్దవూర వైపు నుండి కొండమల్లేపల్లి పశువులతో వెళ్తున్న టీఎస్ -29-టీబీ -1900 నంబర్ గల బొలెరో వాహనం వెనుక నుంచి టీవీఎస్ ద్విచక్ర వాహనాన్ని పెద్దవూర సమీపంలో ఢీకొట్టింది.ఈ ఘటన లో ఎరుకల గోపయ్యకు మరియు మల్లయ్యకు తీవ్ర రక్త గాయాలు అయ్యాయి.వారిని చికిత్స నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.చికిత్స పొందుతూ ఎరుకల గోపయ్య ఆసుపత్రిలో చనిపోయాడు.బొలెరో వాహనం డ్రైవర్ పేరు వెనుకల్లు సాయికుమార్ ఇతనిది సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన వారని తెలిపారు.మృతుడు గోపయ్య కు ముగ్గురు కుమార్తేలు,ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. మృతుని భార్య పున్నమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.